

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెదకూరపాడు: నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌లను నియోజకవర్గ ఆర్వో కందుల శ్రీరాములు, మైక్రో ఇరిగేషన్ పీడీ ఆంజినేయులు బుధవారం పరిశీలించారు.



## శ్రీ రంగనాయకునిగా నారసింహుడు

మంగళగిరి: శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆస్థాన అలంకారోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి శ్రీ రంగనాయకుల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## రంజాన్ వేళలు

| | ఇఫ్తార్ (గురు) | సహరి (శుక్ర) |
|---|---|---|
| నరసరావుపేట | 6.28 | 4.45 |
| గుంటూరు | 6.26 | 4.43 |
| బాపట్ల | 6.26 | 4.43 |

## న్యూస్‌రీల్

### 8న కుడికాలువకు నీటి విడుదల

నరసరావుపేట: వేసవిలో తాగునీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ కుడి కాలువకు ఈనెల 8వ తేదీన నీరు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ఉత్తర్వుల మేరకు కుడి కాలువ ద్వారా 5500 క్యూసెక్కుల నీరు ఈనెల 18వ తేదీవ రకు విడుదల చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కుడికాలువ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలోని అధికారులు అందరూ తమ పరిధిలో 461 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు తాగునీరు నింపాలని, ఒంగోలుకు తాగునీరు అందించే రామతీర్థం రిజర్వాయర్‌కు నీరు సక్రమంగా సరఫరా అయ్యేందుకు సాగర్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### ఉపాధి కూలీలకు వసతులు



నాదెండ్ల: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వేసవిలో పనులు నిర్వహిస్తున్న కూలీలకు నీరు, నీడ, ఫస్ట్‌ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ జాకీర్‌హుస్సేన్ తెలిపారు. బుధవారం అన్ని గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందించారు. ఈ ఏడాది వేసవిలో పనిచేసే కూలీలకు పని ప్రదేశాల్లో టెంట్లు వేసి నీడను ఏర్పాటు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు మినరల్ వాటర్ క్యాన్లు అందుబాటులో ఉంచాలన్నారు. మెడికల్ కిట్లలో 14 రకాల మందులతో పాటూ ఎలక్ట్రాల్ పౌడర్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ పుష్పరాజు, టీఏ రాజు ఉన్నారు.

### యార్డుకు 1,11,752 బస్తాల మిర్చి

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు బుధవారం 1,11,752 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,09,377 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ. 19,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 20,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 85,603 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

### దుర్గమ్మ సేవలో ఎన్నికల వ్యయ పరిశీలకురాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకురాలు నీనా నిగం బుధవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన నీనా నిగంకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఎఈవో ఎస్.రమేష్‌బాబు అమ్మవారి చిత్ర పటం, ప్రసాదాలతో సత్కరించారు.

### నిత్యాన్నదానానికి విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి బుధవారం పలువురు భక్తులు విరాళాలను అందజేశారు. అనంతపురానికి చెందిన శ్రీదుర్గా మారుతీ ఆటోమోటివ్స్‌కు చెందిన ఎస్. వెంకటేశ్వరరావు నిత్యాన్నదానానికి రూ. లక్ష, విజయవాడ పాయకాపురానికి చెందిన పాములపాటి కాశీలింగాచారి కుటుంబం రూ. 1,11,111 విరాళాన్ని అందజేసింది. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ పర్యవేక్షకులు జగదీష్, అర్చకులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

### మేనల్లుడి సాయంతో..



ఈ ఫొటోలో కనిపిస్తున్న దివ్యాంగురాలి పేరు అన్నమ్మ. వయస్సు 72 ఏళ్లు. రెండు కాళ్లు లేవు. చేతుల్లో సత్తువ లేదు. పనిచేసే ఒపిక లేదు. బక్కచిక్కిన శరీరంతో ఎములగూడులా ఉంది. తమ్ముడి ఇల్లు ఆసరాగా జీవనం సాగిస్తోంది. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. రోగమొచ్చినా రొప్పొచ్చినా పింఛన్ డబ్బే దిక్కు. ఒకటో తారీఖు నుంచి ఇంటి బయట అలికిడి వచ్చినా.. ఏవారైన మాట్లాడుతున్నా.. బయటికి వచ్చి పింఛన్ వాళ్లేనా అని ఆశగా ఎదురుచూస్తోంది. అందరిని ఆరా తీసింది. అవ్వాతాతలకు ఇచ్చే పింఛన్లపై ఆంక్షలని తెలుసుకుంది. గ్రామ సచివాలయం దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాలని తెలుసుకుంది. ఇప్పటికే ఆలస్యమైంది. నా పింఛన్ ఉంటుందో లేదోనని ఆందోళన చెందింది. బుధవారం ఇస్తున్నారని తెలియగానే మేనల్లుడిని బతిమాలుకుని సచివాలయం బాట పట్టింది. నా లాంటి సత్తువ లేని అవ్వలను ఏడిపిస్తున్నారా! అని అడిపోసుకుంది. వైఎస్ జగన్, ఇంటి పెద్దకొడుకుగా ఆదుకుంటుంటే.. చంద్రబాబు కుట్రలపై శాపనార్థాలు పెట్టింది..

### కర్రపోటు వేసుకుంటూ..



ఈ ఫొటోలో కనిపిస్తున్న ఈమె పేరు పాలపర్తి కోటమ్మ. వయస్సు 80. ఊరు సంతగుడిపాడు. రొంపిచర్ల మండలం. ఈమెకు ఇద్దరు పిల్లలు. ఒపిక ఉన్నప్పుడు వ్యవసాయ పనులు చేసుకుని జీవనం గడిపేది. ప్రస్తుతం వయోభారంతో పనిచేయలేకపోతోంది. బిడ్డలపై ఆధారపడుతోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి వలంటీరు ఇంటికే వచ్చి పింఛన్ సొమ్ము ఇస్తున్నారు. వాటితోనే కాలక్షేపం చేస్తోంది. ఖర్చులకు ఒకరిపై ఆధారపడకుండా ఉంటోంది. ప్రతి నెల ఒకటో తేదీ పింఛన్ వస్తోందని ఎదురుచూసింది. కానీ వలంటర్ల సేవలు నిలిపివేశారని తెలుసుకుని ఆందోళన చెందింది. బుధవారం ఇస్తున్నారని తెలిసి కర్రసాయంతో వెళ్లి రాత్రికి ఇంటికి చేరింది. సీఎం జగన్ పుణ్యమా అని ఓ ముద్ద నోట్లోకి వెళ్తోంది. అదీ లేకుండా చేసేందుకు చంద్రబాబు కుట్ర చేశాడా అని అమాయకంగా అడుగుతోంది..

### నడిరోడ్డుపై ఇలా..



ఇతడి పేరు కోట రత్నం. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం ముత్యాలంపాడు. వయస్సు 46 సంవత్సరాలు. పుట్టుకతోనే దివ్యాంగుడు. తల్లిదండ్రులిద్దరూ చనిపోవటంతో తోడపుట్టిన అక్క వద్ద ఉంటున్నాడు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. ఏ పని చేయలేడు. ప్రభుత్వం ఇస్తున్న పింఛనే ఆధారం. జీవితాన్ని నెట్టుకొస్తున్నాడు. పూటగడవకుంటే నలుగురి దగ్గరకు వెళ్లి డబ్బులు అడుక్కుంటాడు. రోగమొచ్చినా పట్టించుకునే వారు లేరు. వచ్చిన పింఛన్ డబ్బులతోనూ గడుపుతున్నాడు. ఒకటో తేదీ నుంచి పింఛన్ సొమ్ము కోసం ఎదురుచూస్తున్నాడు. ఎవరి చర్చించుకున్న అక్కడికి వెళ్లి వలంటీర్ ఎప్పుడొస్తాడని ఆరా తీస్తున్నాడు. అయితే ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు దండు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని, దీంతో వలంటీర్ల సేవలు నిలిపివేశారని చెప్పడంతో అసంతృప్తి చెందాడు. పింఛన్ ఇస్తారా లేదా అను సందేహం వ్యక్తం చేశాడు. గ్రామ సచివాలయాల వద్ద ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో బుధవారమే తెచ్చుకునేందుకు ఎండలోనే వెళ్లాడు. రత్నం పింఛన్ నగదు తీసుకొకుండానే వెనుదిరిగాడు. పేదలపై కక్ష కట్టిన చంద్రబాబుకు మండిపడ్డాడు.

# బాబూ.. ఏడి పింఛెన్

- పింఛన్ల కోసం మండుటెండలో అవ్వాతాతల పడిగాపులు
- ఉదయం నుంచే ఎదురుచూపులు
- మధ్యాహ్నం నుంచి పంపిణీ ప్రారంభం
- సచివాలయాలకు తరలివచ్చిన వృద్ధులు, దివ్యాంగులు
- శాపనార్థాలు పెడుతున్న పింఛన్‌దారులు

గురజాల/దాచేపల్లి/రొంపిచర్ల: అవ్వాతాతలకు కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. చంద్రబాబు దండు పింఛన్ల పంపిణీపై విషం చిమ్మింది. పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించే పింఛన్లపై కక్ష కట్టింది. దీంతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. వలంటీర్ వ్యవస్థ సేవలను నిలుపుదల చేయించారు. దీంతో ప్రతి నెల ఒకటో తేదీ అవ్వాతాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు ప్రతి గుమ్మానికి వెళ్లి నగదు అందించే వారు. వలంటీర్ల సేవలు నిలుపుదల చేయడంతో గ్రామ సచివాలయల వద్ద పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ సూచించింది.



ధరణి కోట గ్రామ సచివాలయానికి పింఛన్ల కోసం వచ్చిన అవ్వాతాతలు

దీంతో మూడు తేదీ మధ్యాహ్నం నుంచి పంపిణీని జిల్లా వ్యాప్తంగా ప్రారంభించారు. అయితే ఉదయం నుంచే పింఛన్ లబ్ధిదారులు గ్రామ సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వేసవి ఎండను లెక్క చేయకుండా లబ్ధిదారులు బారులు తీరారు. వృద్ధులకు, రోగులకు, వికలాంగులకు ఇంటి వద్దకే వచ్చి ఇస్తామని చెప్పినా ఆచరణలో అమలు కాలేదు. పింఛన్ల ప్రక్రియ చంద్రబాబు నాయుడు కుటిల యత్నాలతో బ్రేక్ పడటం వలన లబ్ధిదారులు కష్టాలు పడ్డారు. చంద్రబాబుకు శాపనార్థాలు పెట్టారు.

### మానవత్వం లేని మనిషి చంద్రబాబు



చంద్రబాబునాయుడు మానవత్వం లేని మనిషి. గత నెల వరకు వలంటీర్ మా ఇంటి వద్దకు వచ్చి పింఛన్ ఠంచన్‌గా ఇచ్చేవాడు. కానీ నేడు సచివాలయం వద్దకు రావల్సి వచ్చింది. మానవత్వం లేదని మరోక సారి చంద్రబాబు నిరూపించుకున్నాడు. వృద్ధులు అచేతనావస్థలో ఉన్నవారికి ప్రభుత్వ పింఛన్ అందకుండా అడ్డుకోవడం అన్యాయం. వలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ఆయన రక్షసత్వానికి నిదర్శనం. మా ఉసురు తప్పక తగులుతుంది.

–షేక్ అస్సానావలి, గురజాల



సంతగుడిపాడు గ్రామ సచివాలయంలో గుమిగూడిన పింఛన్ దారులు

# పల్నాడు సిద్ధం...!



నరసరావుపేటలో మేమంతా సిద్ధం యాత్ర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీ అయోధ్యరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

- వచ్చే వారంలో జిల్లాలోకి ప్రవేశించనున్న మేమంతా సిద్ధం యాత్ర
- నరసరావుపేట ఎంపీ అభ్యర్థి కార్యాలయంలో పోస్టర్ల ఆవిష్కరణ

సాక్షి, నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం యాత్రకు ఘనమైన స్వాగతం పలికేందుకు పల్నాడు జిల్లా సిద్ధంగా ఉందని ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పేర్కొన్నారు. నరసరావుపేట వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ కార్యాలయంలో పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, చిలకలూరిపేట సమన్వయకర్త కావటి మనోహర్‌నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ.. గత నెల మార్చి 27న ప్రారంభమైన మేమంతా సిద్ధం యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఐదేళ్ల పాలనలో వైఎస్సార్ సీపీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, ప్రతిపక్షాల కుట్రలను ఎండగడుతున్న బస్సు యాత్ర వచ్చే వారం పల్నాడు జిల్లాలో ప్రవేశించనుందని వెల్లడించారు. జిల్లాలో వినుకొండ నుంచి యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఘనస్వాగతం పలుకనున్నట్లు చెప్పారు. యాత్రను దిగ్విజయం చేయాలని కోరారు.

### పిడుగురాళ్లలో భారీ సభ...

మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా పిడుగురాళ్లలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. ఈ సభ రాష్ట్ర చరిత్రలో నిలిచేపోయేలా జరగనుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక తొలిసారి గురజాల నియోజవకర్గానికి రానున్నట్లు పేర్కొన్నారు.

### పెన్షన్ అడ్డుకోవడం టీడీపీ గొప్ప..

అవ్వాతాతలకు ఇంటి వద్దకే అందించే పింఛన్ డబ్బులను అడ్డుకున్నది తామేనని టీడీపీ నేతుల సిగ్గులేకుండా చెప్పుకున్నారని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. రాజమండ్రి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి వాసు ఈ విషయం మీడియా సమక్షంలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మే 13వ తేదీన పింఛన్‌దారులు తమ ఓటుతో చంద్రబాబుకు బుద్ధి చెబుతారని చెప్పారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి వైఎస్ జగన్ కృషి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: పట్టణంలోని 17వ వార్డుకు చెందిన 110 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలోచేరాయి. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నాయకుడు చల్లగుండ్ల మరియదాసు ఆధ్వర్యంలో బుధవారం గురుజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. ఆయన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాషువా, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, వెంకట్, పతంగి అమర్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### పింఛన్ ఆపి వేయించింది టీడీపీ నాయకులే

పింఛన్ పంపిణీకి వలంటీర్లను దూరం చేయడం తెలుగుదేశం పార్టీ నాయకులేనని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులేనని చెప్పారు. కోర్టులో పిటిషన్ వేయించి, వలంటీర్లు విధులు నిర్వహించకుండా నిలుపుదల చేయించాడని ఆరోపించారు. వలంటీర్లు చేసే సేవను నిలుపుదల చేసే అవసరం ఏముందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం గెలిస్తే పింఛన్ల దగ్గర నుంచి ప్రతి సంక్షేమ పథకాన్ని కూడా జన్మభూమి కమిటీ సభ్యుల ద్వారానే మంజూరు చేయించటం జరుగుతుందని నారా లోకేష్ బహిరంగంగా చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

# అగ్రవర్ణాల పేదలకు ఆపద్బంధువు

- వైశ్య, కమ్మ, రెడ్డి, క్షత్రియ కులాలను ఆదుకుంటున్న ఈబీసీ నేస్తం
- ఏటా రూ15వేల చొప్పన ప్రభుత్వ సాయం
- నియోజకవర్గంలో 5,912మందికి రూ 16.12 కోట్లు సాయం
- జగనన్న ప్రభుత్వానికి రుణపడి ఉంటామంటున్న లబ్ధిదారులు

దాచేపల్లి : అగ్రవర్ణాల్లో పేదలకు జగనన్న ప్రభుత్వం ఈబీసీ నేస్తంతో చేదోడువాదోడుగా నిలిచింది. పేరుకే అగ్రకులంలో పుట్టినా ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రమే.వారిని చరిత్రలో ఏ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అగ్రవర్ణాల పేదలకు నేనున్నానంటూ భరోసా కల్పించారు. రెడ్డి, కమ్మ, వైశ్య, బ్రాహ్మణ కులాలకు ఈబీసీ నేస్తం అమలు చేశారు. ఆర్థికంగా అట్టడుగున్న అగ్రవర్ణ పేదలకు ఈ పథకం ఊపిరి పోసింది.

### ఇచ్చిన హామీ నెరవేర్చిన జగనన్న

గత టీడీపీ ప్రభుత్వం అగ్రవర్ణ పేదల సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. ప్రతిపక్ష నాయకుడిగా జగన్ చేపట్టిన పాదయాత్రలో అగ్రవర్ణాలలోని పేదలను ఆదుకుంటున్నామని హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగా అధికారంలోకి రాగానే ఈబీసీ నేస్తం పథకం ప్రవేశపెట్టారు. 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సున్న మహిళలకు ఈ పథకం ద్వారా ఏటా రూ.15వేల చొప్పున అందించారు. నియోజకవర్గ పరిధిలోని దాచేపల్లిలో 1,443 మంది, గురజాలలో 1,085 మంది, మాచవరంలో 809 మంది, పిడుగురాళ్లలో 2,575 మంది సాయం పొందారు. నియోజకవర్గం పరిధిలో మొతంతం 5,912 మంది అగ్రవర్ణ పేదలు రూ.16,12,05,000 సాయం ప్రభుత్వం నుంచి అందింది. ఈ నగదు పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు, వ్యాపారాలు విస్తరణ చేసుకునేందుకు దోహదపడింది.

### మమ్మల్ని ఆదుకున్న దేవుడు జగనన్న



నేను, నా భర్త వంటలు చేస్తుంటాం. నేను మిషన్ కూడా కుడతాను. ఆర్యవైశ్యులలో నిరుపేదలమైన మాలాంటి వారి కోసం జగనన్న ఈబీసీ నేస్తం పథకం పెట్టారని మా వలంటీర్ చెప్పారు. అతడి ద్వారా సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే రూ.15వేలు వచ్చాయి. మిషన్ కుట్టుకునే నాకు జగనన్న ప్రభుత్వం నుంచి ఏడాదికి రూ.10వేల చొప్పున నాలుగు సార్లు కలిపి రూ.40వేలు వచ్చాయి. డ్వాక్రా రుణమాఫీ ద్వారా మరో రూ.18వేల వరకు లబ్ధి జరిగింది. దీంతో పాటు రూ. 2లక్షలు విలువ చేసే ఇంటి స్థలం కూడా జగనన్న ప్రభుత్వం ఇచ్చింది. అగ్రవర్ణాలలోని నిరు పేదలను ఆదుకున్న దేవుడు జగనన్న.

–పెనుగొండ లింగమ్మ, నారాయణపురం

### జగనన్న సాయం మర్చిపోలేం



ప్రభుత్వ పథకాల ద్వారా జగనన్న సాయం మేము ఎప్పటికి మర్చిపోలేం. అగ్రవర్ణాలలోని పేదలను ఆదుకునేందుకు ఈబీసీ నేస్తం ద్వారా వచ్చిన సాయం మాకు ఉపయోగపడింది. నాకు ఈ పథకం ద్వారా రూ. 45వేలు వచ్చాయి. ఇంటి స్థలం వచ్చింది. డ్వాక్రా రుణాలు మాఫీ అయ్యాయి. గతంలో ఎన్నడులేని విధంగా నా కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో న్యాయం జరిగింది. ఇటువంటి సీఎం మళ్లీ వస్తేనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారు.

–ఆరికట్ల స్రామ్రాజ్యం, దాచేపల్లి

### మనస్సున్న మా రాజు



నేను, నా భర్త ఇంట్లోనే ఇడ్లీ, బొండాలు చేసుకుని అమ్ముకుంటాం. మాది చిన్నపాటి రేకుల ఇల్లు. గత ప్రభుత్వ హయాంలో ఆర్యవైశ్యులు అగ్రవర్ణాల జాబితాలో ఉన్నారని చెప్పి ఏమి రానివ్వ లేదు. జగనన్న సీఎం అయిన తరువాత ఈబీసీ నేస్తం గురించి తెలుసుకుని దరఖాస్తు పెట్టుకున్నాం. నాకు రూ.15వేలు సాయం ప్రభుత్వం నుంచి అందింది. డ్వాక్రా రుణమాఫీ రూ.22వేలు వచ్చాయి. రూ2లక్షలు విలువ చేసే ఇంటి స్థలం కూడా ఇచ్చారు. జగనన్న మనస్సున మారాజు కాబట్టే అగ్రవర్ణాలలోని నిరుపేదలను కూడా ఆదుకునేలా పథకాలు పెట్టారు. పథకాల ద్వారా వచ్చిన డబ్బులతో హోటల్‌లో టిఫిన్ తయారీకి కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసి వ్యాపారాన్ని విస్తరించుకున్నాం. ఇదంతా కేవలం జగనన్న పుణ్యమే.

గుండా సుబ్బాయమ్మ, నారాయణపురం

### తొలి ర్యాండమైజేషన్ చేపట్టండి

కలెక్టర్ శివశంకర్ లోతేటి



నరసరావుపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొంటున్న పోలింగ్ సిబ్బంది తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను గురువారం చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్నికల పోలింగ్ సిబ్బంది నియామకాలపై నోడల్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి పీవోలుగా నియమించేలా చూడాలన్నారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ఎంతమందిని నియమించారు... సిబ్బంది కొరత ఏమైనా ఉన్నదా ? తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### క్రీస్తు మార్గంలో పయనిద్దాం

ప్రభుత్వ విప్ పీఆర్కే



మాచర్ల రూరల్: శాంతి, సమానత్వం కోసం ఏసు క్రీస్తు చూపిన బాటలో అందరం పయనించి ఆయన రాజ్యాన్ని నిర్మించుకునేందుకు పాటుపడదామని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం మండలంలోని రాయవరంలో నిర్వహించిన క్రీస్తు లూథరన్ చర్చి ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తోటివారికి సహాయపడటమే ఏసుక్రీస్తు లక్ష్యమన్నారు. ఆయన చూపిన బాటలో సహాయసహకారాలందిస్తూ అందరి శ్రేయస్సును కోరుకొని, ఆయన ప్రవచనాలను పాటిద్దామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారని, ఆయనకు మరోసారి అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మోస్ట్ రైట్ రెవరెండ్ చింతల ఏలియ, రైట్ రెవరెండ్ చాట్ల ఐజయ్యరాజు, రెవరెండ్ కె. నతానియేలు, వైఎస్సార్ సీపీ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, చిలమకూరి వెంకటేశ్వరరెడ్డి, రవీంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పెనపాటి ప్రవీణ్, సర్పంచ్ బాబు, యాకోబు, సాల్మన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### వలంటీర్ల రాజీనామా

సంతమాగులూరు (అద్దంకి రూరల్): ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యాఖ్యలను నిరసిస్తూ సంతమాగులూరు మండలానికి చెందిన 150 మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా చేశారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందిస్తూ ప్రజా సేవ చేస్తోన్న తమపై చంద్రబాబు రాజకీయ రంగును పూసి, మనో భావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యానించడాన్ని వారంతా తప్పుబట్టారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని ముక్తకంఠంతో హెచ్చరించారు. ఈ మేరకు 150 మంది రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- సత్తెనపల్లిలో నియోజకవర్గస్థాయిలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



సత్తెనపల్లి ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్

సత్తెనపల్లి: పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ప్రజల మధ్య సోదర భావం, మతసామరస్యాన్ని పరిమళింపజేస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని మాచర్ల రోడ్డులో గల ఈద్గాలో ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ముస్లింలకు బుధవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవం అనుసరించిన మార్గంలో నడవాలని సూచించారు. మాజీ మంత్రి, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ఆధ్యాత్మిక చింతనలకు ప్రతీకగా ముస్లింలు రంజాన్ మాసాన్ని పవిత్రంగా భావించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా ముక్తి సాబ్ అష్రఫ్ ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ అనిల్, మంత్రి రాంబాబు స్వయంగా భోజనం వడ్డించారు. విందుకు 12 వేల మందికి పైగా ముస్లింలు హాజరయ్యారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, జిల్లా యూత్ ప్రెసిడెంట్, నియోజకవర్గ పరిశీలకుడు పడాల శివారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్‌మీరాన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ నాగుల్ బాషా, పట్టణ అధికార ప్రతినిధి ఎస్.ఎం. యూనస్, నాయకులు గుంటూరు మేస్త్రీ షేక్ జానీ, డాక్టర్ సయ్యద్ సలీం, షేక్ మహ్మద్ గని, సయ్యద్ ఖాజా, రెడ్డిగూడెం కరీముల్లా, నాయకులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో భోజనం వడ్డిస్తున్న మంత్రి అంబటి రాంబాబు



ఇఫ్తార్ విందులో ముస్లింలు

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు

ఆర్‌ఓ శ్యాంప్రసాద్



మాచర్ల రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో 299 పోలింగ్ బూత్‌లను సిద్ధం చేశామని, శాంతియుతంగా నిర్వహించేందుకు 90 పోలీసు బలగాలతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా లా అండ్ ఆర్డర్‌ను పటిష్ట పరస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 635 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని వెల్లడించారు. ప్రతి గ్రామంలో ప్రజలతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు సీ విజిల్ యాప్‌కు 217 ఫిర్యాదులు రాగా, వాటిలో 187 వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రూ. 12.56లక్షలను స్వాధీనపరుచుకున్నట్లు చెప్పారు. స్వీప్ ప్రోగ్రాం ద్వారా ప్రజల్లో ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంజునాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు, ఈఓపీఆర్‌డీ కోటేశ్వరరావు, ఏఈలు సురేంద్ర, బాబులాల్ నాయక్, వెలుగొండారెడ్డి, డీటీ షేక్ బాషా, ఏఎస్ఓ ప్రభాకర్, ఆర్‌ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆవేదన వ్యక్తం చేశాడని..

# అంతం చేస్తామన్నారు

- పింఛన్ల పంపిణీని అడ్డుకోవడాన్ని నిరసించిన దివ్యాంగుడు
- దాడి, బెదిరింపులకు యత్నించిన టీడీపీ నాయకులు
- బాధిత కుటుంబానికి భరోసానిచ్చిన చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- పోలీసులకు సమాచారం



అశోక్‌బాబు కుటుంబాన్ని పరామర్శిస్తున్న కావటి శివనాగ మనోహర్ నాయుడు

నాదెండ్ల/యడ్లపాడు: గణపవరంలో శాంతినగర్‌కు చెందిన దివ్యాంగుడైన అశోక్‌బాబు పింఛన్ల పంపిణీ విషయంలో ప్రతిపక్షం చేసిన రాద్ధాంతంపై ఇటీవల సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయాలను పంచుకున్నాడు. వలంటీర్లతో పింఛన్ల పంపిణీ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పోస్టు పెట్టాడు. ఇలా పోస్టు పెట్టడాన్ని స్థానిక టీడీపీ నాయకులు జీర్ణించుకోలేకపోయారు. ఆ పార్టీకి చెందిన 15మంది ఈనెల రెండో తేదీ రాత్రి అశోక్ బాబు ఇంటిపై దాడికి యత్నించారు. మద్యం సేవించి ఇనుపరాడ్లతో వచ్చి అశోక్ బాబు కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ బెదిరించారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో బాధితుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు దృష్టికి తీసుకువచ్చాడు. స్పందించిన కావటి పార్టీ శ్రేణులతో వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**దాడులు, బెదిరింపులు సరికావు: కావటి మనోహర్**

ఇంటినుంచి బయటకు వెళ్లలేని దీనావస్థలో ఉన్న దివ్యాంగుడు అశోక్ బాబు, అతని కుటుంబంపై టీడీపీ నాయకుల దాడి యత్నం, బెదిరింపులను చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు తీవ్రంగా ఖండించారు. అశోక్‌బాబు టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖలో ఉద్యోగిగా విధుల్లో ఉండగా ప్రమాదానికి గురై రెండుకాళ్లు కోల్పోయాడు. 90శాతానికి పైగా వైకల్యం ఉన్న అశోక్ బాబు ధ్రువీకరణ పత్రం కోసం ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. పెన్షన్ కోసం ప్రయత్నిస్తే ఆనాటి జన్మభూమి కమిటీలు రానివ్వకుండా చేశాయన్నారు. కనీసం అతని దైన్యాన్ని చూసైనా అప్పటి టీడీపీ నాయకులకు జాలి కలగకపోవడం విచారకరమన్నారు. ఈ నేపథ్యంలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అతనికి 15 రోజుల్లో సదరం ద్వారా ధ్రువీకరణ పత్రం రావడం, ఆ వెంటనే దివ్యాంగ పింఛను మంజూరైనట్లు ఆ కుటుంబం ద్వారానే తెలిసిందన్నారు. ప్రభుత్వ సాయంతో ఉన్నంతలో జీవనం సాగిస్తున్న అశోక్‌పై టీడీపీ నాయకుల దాడి నీచమైనదన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా టీడీపీ నాయకుల ఆగడాలకు అడ్డులేకుండాపోతుందని ఆయన మండిపడ్డారు. పరామర్శించిన వారిలో కావటితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, పార్టీ గ్రామఅధ్యక్షుడు కాట్రు రమేశ్, కౌన్సిలర్లు షేక్ ఆదాంవలి, పిల్లి సాగర్‌బాబు, నాయకులు పెనుమాల ప్రభుదాసు, మలిశెట్టి సుబ్బారావు, రహంతుల్లా కె. నాగయ్య, సుబ్రమణ్యం షేక్ బాజీ, వెంకటేశ్, బొంతా బాబు, సోంబాబు, ఎస్ వెంకటేశ్, బొప్పూడి రామారావు, కాటా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# రూ.1.73లక్షల విలువైన విత్తనాలు సీజ్



దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

నరసరావుపేట రూరల్: రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయ అధికారులు పట్టణంలోని స్టేషన్ రోడ్డు విత్తన దుకాణాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించి, రూ.1,73,900 విలువైన 593 కేజీల విత్తనాలను సీజ్ చేశారు. తనిఖీల్లో కార్యాలయ ఏడీఏ ఏ.మద్దిలేటి, ఏవో బి.వి.సురేష్, ఏడీఏ మస్తానమ్మ, ఏవో నరేంద్రబాబు పాల్గొన్నారు. అమౌంట్ సోర్స్ సర్టిఫికెట్స్, స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించారు. భవాని ఎంటర్‌ప్రైజెస్‌లో రూ.46,800 విలువైన ఐదు కేజీలు, శ్రీ మహాలక్ష్మీ సీడ్స్‌లో రూ.78,300 విలువైన 444 కేజీలు, లక్ష్మీప్రియ సీడ్స్‌లో రూ.48,800 విలువైన 144కేజీల విత్తనాలను సీజ్ చేశారు. రవాణా ఎక్కడి నుంచి జరిగింది వివరాలు నమోదు కాకపోవడంతో సీజ్ చేసినట్టు ఏడీఏ మద్దిలేటి తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సంతకాలతో కూడిన బిల్స్ ఇవ్వాలని దుకాణదారులకు తెలిపారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జీజీహెచ్ లో రెండో కిడ్నీ మార్పిడి

ఈ నెల 16 న శస్త్ర చికిత్సకు సన్నాహాలు

గుంటూరు మెడికల్ గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో రెండో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు రంగం సిద్ధమైంది. ఈనెల 16న ఆపరేషన్ చేసేందుకు సంబంధిత వైద్య విభాగం సమాయత్తమైంది. వివరాల్లోకి వెళితే..ఎనిమిది నెలల నుంచి మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి జీజీహెచ్‌కి వచ్చాడు. ఆసుపత్రి మూత్రపిండాల విభాగ వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేశారు. కిడ్నీ మార్పిడి చేయాలని సూచించారు. అందుకు రోగి తండ్రి దానం చేసేందుకు ముందుకు వచ్చాడు. ఈ నెల 16న కిడ్నీ మార్పిడి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ బుధవారం నెఫ్రాలజీ వార్డును సందర్శించారు. రోగిని పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాకోడూరు గ్రామానికి చెందిన కె.వినోద్ (33) ఫిబ్రవరి 26న జీజీహెచ్‌కి వచ్చాడు. ఏడెనిమిది నెలలుగా కిడ్నీ సమస్య వేధిస్తుందని తెలిపాడు. అన్ని రకాల పరీక్షలు చేశాం. రోగి, అతని తండ్రి రక్తం ఒకటే కావడంతో కిడ్నీ మార్పిడికి మార్గం సుగమమైంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే జీజీహెచ్‌లో తొలి కిడ్నీ మార్పిడి విజయవంతంగా జరిగిందని, ఆయన ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు. కాగా వినోద్ కు జరగనున్న కిడ్నీ మార్పిడి రెండోదని తెలిపారు. ఇది కూడా విజయవంతమవుతుందని వైద్యులు కిరణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరణ

- బెడిసి కొట్టిన పథకం
- హత్య కేసులో నలుగురు అరెస్టు



సమావేశంలో డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ, సిబ్బంది

చిలకలూరిపేట టౌన్: వివాహేతర సంబంధం నేపథ్యంలో వ్యక్తిని హత్య చేసి, దాన్ని ప్రమాదంగా చిత్రీకరించేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుల్ని బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నరసరావుపేట డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మురికిపూడి గ్రామానికి చెందిన ఎద్దు ఏసుబాబు (41) కరెంటు పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంటాడు. అతడి భార్య చనిపోవడంతో తొమ్మిది సంవత్సరాల కిందట పసుమర్రు గ్రామానికి చెందిన రజినితో రెండో వివాహమైంది. మురికిపూడి గ్రామానికి చెందిన సూరబోయిన మురళీకృష్ణ వద్ద రజిని పని చేసే క్రమంలో అతడితో పరిచయమైంది. ఇది వివాహేతర సంబంధంగా మారింది. దీనికి ఎద్దు ఏసుబాబు అడ్డుగా ఉన్నడని భావించి తొలగించుకోవాలనుకున్నారు. మార్చి 28న మురళీకృష్ణ, రజిని పథకం పన్నారు. మురళీకృష్ణ మిత్రుడు రామకోటేశ్వరరావు ద్వారా ఎద్దు ఏసుబాబును వారి పొలానికి మద్యం తాగడానికి పిలిచారు. అనంతరం అతడిపై వెనుక నుంచి కర్రతో తలపై ఒంటరి ఏసుబాబు దాడి చేశాడు. గాయపడిన ఎద్దు ఏసుబాబు గుండెలపై కూర్చొని ఊపిరి అందకుండా చేసి చంపాడు. మృతదేహాన్ని సమీపంలోని పొగాకు కంపెని వద్ద వేసి, వాచ్‌మన్‌తో యాక్సిడెంట్‌లో ఎవరో చనిపోయారని నిందితులు చెప్పారు. మృతుడి ఫోన్ నుంచి బంధువులకు ఫోన్ చేయించారు. వారు మృతదేహాన్ని తీసుకువెళ్లి చూడగా గాయాలు ఉండటంతో అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడి సోదరి మందా సువార్తమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేసి హత్య కేసు ఛేదించారు. నిందితులైన సూరబోయిన మురళీకృష్ణ, ఒంటరి ఏసుబాబు, సూరబోయిన రామకోటేశ్వరరావుతో మృతుడి భార్య రజినీని అరెస్టు చేశారు. సమావేశంలో రూరల్ సీఐ పి. శ్రీనివాసరెడ్డి, ఎస్ఐలు జి. రవికృష్ణ, వి. బాలకృష్ణ పాల్గొన్నారు.

# మెకానికల్ విద్యార్థులకు విస్తృత ఉపాధి అవకాశాలు





సమావేశంలో మాట్లాడుతున్న జోసిల్ ఇండస్ట్రీస్ మేనేజర్ బాషా

నరసరావుపేట రూరల్: మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని జోసెల్ ఇండస్ట్రీస్ మేనేజర్ బాషా తెలిపారు. జేఎన్‌టీయూఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మెక్సెల్ 28 టెక్ ఫెస్ట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బాషా మాట్లాడుతూ విద్య ద్వారా 30శాతం, ప్రాక్టికల్‌గా 35శాతం, సమాజం నుంచి మిగతా నేర్చుకొని 100శాతం సాధించడం ద్వారా విద్యార్థులు జీవితంలో మంచి ఉన్నతిని సాధిస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ మెకానికల్ విభాగంలో కష్టపడి చదివిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు త్వరగా వస్తాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ వై.ఎస్. కిశోర్ బాబు మాట్లాడుతూ మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ సహకార జ్ఞానంతో చదివినట్టయితే మంచి ఫలితం ఉంటుందని చెప్పారు. విభాగాధిపతి ఐ.ఎస్. ఫణి సుష్మ మాట్లాడుతూ మెకానికల్ పూర్తి చేసిన కళాశాల విద్యార్థులు ఐదుగురికి కేంద్రప్ర భుత్వ ఉద్యోగాలు లభించినట్టు తెలిపారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు ఈవెంట్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫెస్ట్ కోఆర్డినేటర్ సులోచన, బాలాజీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

రేపల్లె రూరల్: నవరత్నాల్లో భాగంగా అమలైన సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిధిగా నిలిచారని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు కొనియాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రికి అండగా నిలవాలని ఆయన అభ్యర్థించారు. పట్టణంలోని 20, 21, 24 వార్డుల ముఖ్యనాయకులు, ప్రజలతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల స్వయంసమృద్ధికి సీఎం జగన్ ఎనలేని కృషి చేశారన్నారు. జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుంటే మరింత సంక్షేమం ప్రజలకు చేరువవుతుందన్నారు. సీఎం బలపరిచిన డాక్టర్ ఈవూరు గణేశ్ ను ఆదరించి భారీ ఆధిక్యతతో గెలిపించాలని ఆయన కోరారు.

# నానాటికీ పడిపోతున్న టీడీపీ గ్రాఫ్

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- టీడీపీకి చెందిన పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన మహిళలతో మంత్రి రజిని

పట్నంబజారు తెలుగుదేశం పార్టీ గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పేదలకోసం పుట్టిందని, నిజమైన న్యాయం పేదలకు అందాలంటే సీఎం జగన్ సారథ్యంలో ఆపార్టీ అధికారంలోకి రావాలని ఆమె వ్యాఖ్యానించారు. గుంటూరు 22వ డివిజన్‌కు చెందిన పలు కుటుంబాలు బుధవారం తెలుగుదేశంపార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరంతా చంద్రమౌళి నగర్‌లోని పార్టీ కార్యాలయంలో డివిజన్ నాయకుడు గేదెల రమేష్ ఆధ్వర్యంలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి రజిని కండువాలు కప్పి స్వాగతించారు. వలంటీర్ల విషయంలో టీడీపీ దుందుడుకు చర్యలే వారి మెడకు చుట్టుకున్నాయన్నారు. పింఛను లబ్ధిదారులు మళ్లీ పాత రోజులను తలుచుకుని బాధపడుతున్నారని, చంద్రబాబుకు శాపనార్థాలు పెడుతున్నారని ఆమె అన్నారు. వీటికి తోడు మంగళగిరిలో లోకేశ్ చేసిన వ్యాఖ్యలకు ప్రజల్లో అప్పుడే ఆలజడి మొదలైందన్నారు. అధికారంలోకి వస్తే తాము చెప్పిన వారికే పథకాలు ఇవ్వాలని, లేకపోతే అంతు చూస్తానంటూ లోకేశ్ చేసిన వ్యాఖ్యలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.

**టీడీపీకి టాటా..**

అంతకు ముందు షేక్ బాజీ (ట్రాన్స్ పోర్ట్ ), తంగిరాల మార్కొండారెడ్డి ఆధ్వర్యంలో పలువురు టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ మున్ని, షేక్ నీలూ, షేక్ సిరాజున్నీసా, షేక్ ఫాతిమాన్, షేక్ నూర్జహాన్, షేక్ నీలోఫర్, షేక్ పర్వీన్ సుల్తానా, షేక్ పర్వీన్, పఠాన్ గౌసియా, షేక్ గౌసియా బేగం, షేక్ మాబున్నీ, ఎం.సామ్రాజ్యలక్ష్మి, షేక్ బీబీ జాన్, ఈశ్వరమ్మ, జి.వెంకటేశ్వరమ్మ, పఠాన్ మున్ని, షేక్ దుర్గ, షేక్ బుజ్జి, షేక్ సైదమ్మ తదితరులు ఉన్నారు.

**చేబ్రోలులో 150 మంది చేరిక**

చేబ్రోలు: చేబ్రోలు మండలం పాతరెడ్డిపాలెంలోని చీలిపాలెం ప్రాంతానికి చెందిన 150 మంది బుధవారం రాత్రి పొన్నూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి అంబటి మురళీకృష్ణ కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో తక్కెళ్లపాడు కిషోర్, అలపర్తి వందనం, ఏసురత్నం, సొపాటి చిన రాయులు, దానియేలు, గోపి, ఏసుబాబు, నాగార్జున, తిమోతి, కల్యాణ్, సురేంద్ర తదితరులతో పాటు మహిళలు కాకి సోవమ్మ, కొండపాటి నవమణి, గరికపూడి అనుపమ, పులి పవిత్ర, పులి మైనా, రాణి, జయంతి, మాది, పావని, అత్తోట లక్ష్మి, పెనుమోలి జ్యోతి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలోకి చేరామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### ముగిసిన ఇంటర్ దూరవిద్య ప్రాక్టికల్స్

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియేట్ ప్రయోగ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. జిల్లావ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో నిర్వహించారు. పట్టణంలోని శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల, కేఆర్ జూనియర్ కళాశాలలోని కేంద్రాల్ని బుధవారం ఏపీఓఎస్ఎస్ డైరెక్టర్ కె.నాగేశ్వరరావు తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుంచి మూల్యాంకనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో మూల్యాంకన కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆయన వెంట ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ సోము మల్లయ్య, ఎం.గోపాలకృష్ణ, పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ కె.ఎంఏ.హుస్సేన్ ఉన్నారు.

**శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానం**
కంతంరాజుకొండూరు గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా

**టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన**

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, కంతంరాజుకొండూరు గ్రామములో వేంచేసి యున్న శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానము నందు 1.కొబ్బరిచెక్కల సేకరణ హక్కు, 2.గ్యాస్ పొయ్యిల నిర్వహణ హక్కు, 3.వాహనములు పార్కింగ్ రుసుములు వసూలు హక్కు, 4.వంట సామాగ్రి షామియానాలు అద్దెకిచ్చుకొను హక్కు, 5.చీరలు జాకెట్ ముక్కలు సేకరణ హక్కులు వివిధ లైసెన్సు హక్కులను డి.11.07.2024 నుండి 10.07.2025 వరకు అనగా 1 సంవత్సరము మరియు చిన్న తీర్థం డి.01.05.2024 నుండి 30.04.2025 వరకు ఒక సంవత్సర కాలమునకు లైసెన్సు హక్కులు పొందుటకుగాను డి.22.04.2024 సోమవారం ఉదయం గం.10-30 ని॥ల నుండి దేవస్థాన కార్యాలయం వద్ద దేవదాయ-ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి గారిచే టెండర్ కమ్ బహిరంగ వేలం జరుపబడునున్నవి. ఆసక్తి గలవారు టెండర్ షెడ్యూల్స్ కొరకు డి.08.04.2024 నుండి డి.21.04.2024 న సాయంత్రం 5.00 గం. వరకు రూ.500/-లు చెల్లించి టెండరు ఫారమును పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు ఫారమును డి.21.04.2024 మధ్యాహ్నం 2.00 గం.లోపు స్వయముగా గానీ పోస్ట్ ద్వారా గానీ మా కార్యాలయమునకు చేరు విధముగా పంపవలెను. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళల యందు సంప్రదించగలరు.

కంతంరాజుకొండూరు
తేది. 03.04.2024

శ్రీ అమ్మవారి సేవలో
డి.సి.హెచ్. వెంకటరెడ్డి
కార్యనిర్వహణాధికారి

**సాక్షి క్లాసిఫైడ్స్**

**EDUCATION**

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145999

■ SINGLE SITTING : 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A., BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing, (For Drop outs / Back Logs) from recognised Universities. Exams in April/May. Cont: ✆ : 73383 76874

**COACHING**

■ షార్ట్‌కట్స్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/8, అరండల్ పేట, గుంటూరు. 7396755601, 7386551911

**REAL ESTATE**

**FLAT FOR SALE**

■ తెనాలి గాంధీనగర్ నందులపేటలోని వెంకటేశ్వర ప్లాజ 1వ ఫ్లోర్ (75-0 Sft) పూర్తి వాస్తుతో అన్ని సౌకర్యాలు గల ఫ్లాట్ అమ్మబడును.7671818835, 9298359470

**SERVICES**

**BUSINESS OFFER**

■ వ్యాకుంఎంటర్‌ప్రైజెస్‌పేపర్ ప్లేట్ & LED మిషన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడిపదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800498710

**GOLD FINANCE**

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% ఇన్కమ్) ✆ 91699 22299

**WANTED**

■ బ్యాంక్ అనుబంధ సంస్థకు Rtd, VRS, స్టేట్, సెంట్రల్ ఎంప్లాయిస్, గృహిణులు, టీచర్స్,రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ 35-45సం॥,ఇంటర్. 9515980476

■ బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 8సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీలలో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కల్పించబడును.ఓన్లీ ఆఫీస్‌వర్క్. ✆ 9963255441

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్ 3500 rs. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9502615217, 9059663584

■ Viswasanthi English Medium High School Bhattiprolu, Bapatla (Dt). Wanted Teachers (Trl/ Exp) for Higher Classes English, Maths, Physical Science, Salary: 15-20,000/-, IIT Faculty Maths, Physics Chemistry, Salary: 25-30,000/- Fluency in English Must. Quarters will be Provided for Non Locals Confirm your Visit on ✆ 9490847464, 9505653322, mail your resume to vsemschool@gmail.com

■ గుంటూరు ఆటోనగర్‌లోని పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్, పంప్ గార్ల్స్ కావలెను. ఫుల్‌టైం మరియు పార్ట్‌టైం కూడా కలదు. మంచి జీతం: 7799689889, 8074546302

■ వెంటనేకావలెను. గుంటూరు కంపెనీల్లో రిసెప్షనిస్ట్, కం॥ఆపరేటర్స్, టెలికాలర్స్,అకౌంటెంట్స్, సూ॥వైజర్స్, ఆఫీస్‌ఎగ్జిక్యూటివ్స్, ITIఎలక్ట్రీషియన్స్, ఆఫీస్ బాయ్స్, హెల్పర్స్, Q:10th-PG 7993978590

■ St.Jopesh Hospitalనందు O.Tలో మరియు CCUలో పనిచేయుటకు అనుభవం గల స్టాఫ్ నర్సులు,వార్డ్‌బాయ్స్ కావలెను. Salary negotiable సంప్ర॥గుంటూరు 8886884075, 8491073338

■ గుంటూరు, స్తంబాలగరువు మానసిక దివ్యాంగుల పాఠశాల నందు పని చేయుటకు స్పెషల్ ఎడ్యుకేటర్స్, డిప్లొమా / బి.ఎడ్ మరియు ఆయాలు కావలెను 9666589589

■ గుంటూరు, స్తంబాలగరువు జయభారత్ కేఫ్ నందు పనిచేయుటకు ఆడవారు స్నాక్స్/టిఫిన్స్ తయారు చేయుటకు-2, మగవారు-1 కావలెను 9392227337

■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు ICU Experienced నర్సులు (GNM, B.Sc నర్సింగ్), సీనియర్ కాంపౌండర్స్, OT టెక్నీషియన్స్ కావలెను. వ + భో + జీతం. ✆ 98850 25559, 98853 99999

■ తెనాలి దగ్గర దుగ్గిరాల ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. క్యాంటీన్ సదుపాయం, వీక్లీ ఆఫ్ కలదు. ✆ 92980 11777, 98489 77496

■ Wanted Free Lanching Marketing Executives to work with a reputed rehabilitation institute part time, Location: Guntur, Bapatla, Palnadu,Prakasam,Salary: upto : 15k - 30k Good opportunity for students 8099421176

■ బోపిడి మరియు చెందోల్‌లో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శ్రీ రాజరాజేశ్వరి సెక్యూరిటీ సర్వీసెస్. వివరములకు సంప్రదించండి. 80082 02789, 81435 32752.

■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను. తెనాలి, గుంటూరులో మగవారు మాత్రమే. వివరములకు సంప్రదించండి. 7288004466, 8889328386.

■ హైదరాబాద్‌లోని Zepto Company లో పనిచేయుటకు డెలివరి బాయ్స్ కావలెను జీతం + వసతి + Bike సౌకర్యం కలదు. సంప్ర॥ ✆ 81255 12079

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకువర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K, Ph: 9160900024/ 9640400073

■ కొమూరి హాస్పిటల్‌లో పనిచేయుటకు ICU, NICU, WARDS వార్డు నందు అనుభవం గల B.Sc, GNM, ANM, Nursing Staff (F) సెక్యూరిటీ గార్డ్స్ (F) కావలెను. ✆ 9505523388, 9962462441

■ Guntur Arundelpet 4/2 Digital Print UV నందు పనిచేయుటకు Adobe Photoshop లో అనుభవం గల డిజైనర్స్ కావలెను. సంప్ర: 93941 58000

**గమనిక**
[illegible]